## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న జన్నారం పోలీసులు

### అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తే డ్రైవర్ల పైన యజమానుల పైన కేసు






**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్,జున్ 12**

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలోని కలమడుగు గ్రామ హనుమాన్ టెంపుల్ వద్ద బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న జాన్ డీర్ నంబర్ టిఎస్18 టి5912, టిజీ 19 3655, ట్రాక్టర్ డ్రైవర్ ఎల్కుసి మహేష్ కలమడుగు గ్రామం చెందిన, అదేవిధంగా రెండ్లగూడా బస్టాండ్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహేంద్ర టిఎస్18 టి5912 ట్రాక్టర్ డ్రైవర్ లావుడియా బద్రూ మొర్రిగూడ గ్రామం చెందినది స్థానిక స్థానిక పోలీసులు గుర్తించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను జన్నారం పోలీస్ స్టేషన్ తరలించి ట్రాక్టర్ తరలిస్తున్న డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరిగిందని జన్నారం ఎస్సై జి అనుష తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా మండల శివారు గ్రామాలలో ఇసుక తరలించకూడదన్నారు. ప్రభుత్వ అధికారుల అనుమతి తీసుకొని ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలించాలని ట్రాక్టర్ యజమానులకు డ్రైవర్లకు ఎస్ఐ తెలిపారు.

## వికసిత భారతానికి అమృత కాలం సేవా,సుపరిపాలన,పేదల సంక్షేమానికి 11 ఏళ్ళు

### -ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.12)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**

వికసిత్ కృషి సంకల్ప అభీయాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు ప్రోత్సాహం,పౌరులకు సాధికారత కల్పించడానికి వీలుగా శాసనాలను సరళీకరించడం కేవలం బిజెపి ప్రభుత్వంతోనే సాద్యం అవుతుందని,నరేంద్ర మోదీ ప్రభుత్వం గడచిన పద కొండేళ్లలో భారీగా పెట్టుబడి వ్యయం పెట్టింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అది రూ.11.2 లక్షల కోట్లకు చేరింది.రోడ్లు,రేవుల వంటి భౌతిక మౌలిక వస తులతోపాటు సామాజిక,డిజిటల్ రంగాలలోనూ ప్రభుత్వం పెట్టుబడులు పెట్టింది.దాదాపు 59 వేల కిలోమీటర్ల పొడవున రహదారులు,37,500 కిలో మీటర్ల పొడవున రైల్వే లైన్ల నిర్మాణం పూర్తయింది.ఇటీవలే ప్రారంభించిన చినాబ్,అంజి వంతెనలు ఆధునిక భారతానికి ఉత్కృష్ట ప్రతీకలు.ఇక ఇక్కడ విజయ వంతంగాఅమలవుతున్నయూపీఐ,ఆధార్,డిజిలాకర్ల ను ఇతర దేశాలూ అధ్యయనం చేస్తున్నాయి.

ఇంతవరకు 141 కోట్ల ఆధార్ కార్డులు జారీ




అయ్యాయి.ప్రతి రోజూ 60 కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి.సాంకేతికతను ఇలా ప్రజాస్వామ్యీక రించడంలో భారత్ సఫలమైందని వైయస్సార్ అన్నారు.

గడచిన పదకొండేళ్లలో ఉగ్రవాదంపై భారత్ పంథా మారింది.సర్జికల్ దాడులతో మొదలు పెట్టి తాజాగా ఆపరేషన్సిందూర్ నిర్వహించడం దీనికి తార్కాణం. ఉగ్ర దాడులకు వెనువెంటనే కఠినంగా స్పందిస్తున్నాం.ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోదీ పాటిస్తున్నవ్యూహం,అనుసరిస్తున్నసిద్ధాంతమిది.స్వీయఆలోచనలకు తగినట్లు భారతదేశం నిర్ణయాత్మక ఎదురుదాడి జరపడం,అణు బ్లాక్ మెయిల్ క్కు తలవంచకపోవడం,ఉగ్రవాదులకువారిప్రాయోజకులకూమధ్యతేడాపాటించకపోవడంమోదీసిద్ధాంతంలో ముఖ్యాంశాలు.ఆపరేషన్ సిందూర్లో స్వదేశీ సాంకేతికతలు,సామర్థ్యాలను వాడి శత్రువును చావుదెబ్బ తీయడం విశేషం.వికసిత భారత సాధనలో రక్షణ పరమైన ఆత్మనిర్భరత కూడా కీలక భాగం.2004లో అటల్ బిహారీ వాజ్ పేయీ పదవీకాలం ముగిసేసరికి ప్రపంచంలో భారత్ 11వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది2004-2014 మధ్య భారత్ అదే స్థానంలో దిగజారిపోయింది.

గడచిన దశాబ్దంలో ప్రధాని మోదీ చేపట్టిన విధానాల వల్ల త్వరలోనే మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ హోదా అందుకునే దిశగా భారత్ పరుగుతీస్తోంది. నరేంద్రమోదీనాయకత్వంలోప్రజలకుసబ్సిడీలు,సేవలకు మించి విలువైనది లభిస్తోంది.అదే నమ్మకం, భారత్ ఉజ్వల భవిష్యత్తును సాధించగలదనే నమ్మకమది అని బిజెపి మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

## గవర్నర్ రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్,జిల్లా కలెక్టర్

### -భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన డిసిపి





**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.12) జనసముద్రం న్యూస్**

భూదాన్ పోచంపల్లి భూదానోద్యమానికి నాంది పలికి,పట్టు చీరెల తయా రీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచి, ప్రపంచ ఉత్తమ గ్రామంగా ఎంపికై,అవార్డు పొందిన యాదాద్రి భువనగిరి జిల్లా లోని భూదాన్ పోచంపల్లికి ఈనెల12న (నేడు) రాష్ట్ర గవర్నర్ సందర్శించనున్నందున బుధవారం రోజున పలువురు అధికారులు సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామీణ పర్యాటక కేంద్రాన్ని,వినోబా ఆశ్రమాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి,తగు మార్పులు, చేర్పులకై సూచనలు చేసి,చేయాల్సిన వాటి గూర్చి ఆదేశించారు.అలాగే పలువురు చేనేత కార్మికుల గృహాలను సందర్శించి,పరిశీలించి,ఇక్కడ చేయాల్సిన తగు మార్పులు చేర్పులకై అధికారులకు సూచించడం జరిగింది.ఈ సం దర్భంగా డిసిపి బందోబస్తు ఏర్పాట్లను పర్యాటక కేంద్రంలో సమీక్షించారు.ఈ బృందంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,చేనేత జిల్లా ఏ.డి శ్రీనివాస్,డీసీపీ అక్షాంష్ యాదవ్,తదితరులు సందర్శించడం జరిగింది.వారి వెంట చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి,స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,చేనేతలు తడక రమేష్,ఏ.పాండు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించినజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దుష్టశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జనసముద్రం న్యూస్ జూన్.12**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.

అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే




వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులుసిబ్బందిసమస్యలనుఅడిగితెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ఐపిఎస్,భద్రాచలంఇన్స్పెక్టర్నాగరాజు,ఎస్సైలు స్వప్న,రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యాని ప్రారంభం

**జనసముద్రం న్యూస్ జూన్ 11: డిండి :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ భోజన కార్యక్రమాన్ని బుధవారం డిండి సెక్టార్ సూపర్వైజర్ రేణుక రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకనుంచి వారానికి ఒకరోజు ఎగ్ బిర్యాని అందజేస్తామని తెలిపారు.

మూడుసంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల వరకుచిన్నారులు,గర్భిణీలు,బాలింతలకు,అంగన్వాడీ కేంద్రాలలో ఒక పూట సంపూర్ణ భోజనం అందించే విధానంలో భాగంగా ఎగ్ బిర్యానీ అందిస్తారని ఆమె తెలిపారు.

చిన్నపిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,పోషకార లోపం నివారించడం కోసం సమతుల్య ఆహారంలో భాగంగాఎగ్గుబిర్యానీని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.3 నుండి 6 సంవత్సరముల లోపు





చిన్నారులకు నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ,పూర్వ ప్రాథమిక విద్యను,అంగన్వాడీ కేంద్రాలలో అందించడం జరుగుతుందని,

ఉచిత పుస్తకాలను,ఉచిత యూనిఫాంసును,ఉచిత ఆట వస్తువులను అందించి ఆటపాటల ద్వారా విద్యను అందిస్తామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డిండి మండల కేంద్రంలోని నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం ఎగ్ బిర్యానీ భోజన కార్యక్రమాన్ని సూపర్వైజర్రేణుక రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుమంగమ్మ ,సత్యవాణి,చంద్రకళ,లావణ్య,ఆయాలుచక్రి,పార్వతమ్మ,నాగమణి,సైదమ్మ,చిన్నారిబాలబాలికలు,తల్లులు , బాలింతలు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్ మైనారిటీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మెషిన్ల పంపిణి

### -నెమలి అనిల్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.12)జనసముద్రం న్యూస్**

ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మందమల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ చెందిన మైనార్టీలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మల్లాపూర్ డివిజన్లోని మైనార్టీ లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ చెందిన మైనార్టీ నాయకులు మహిళలు సోదరీమణులు తమకు అండగా నిలిచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్




మందమల్ల పరమేశ్వర్‌రెడ్డి కి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు బడిబాట పట్టనున్న పిల్లలకు స్వాగతం తెలుపుతున్న రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ బీ ఎర్ర చంద్రశేఖర్



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 12**

నేటినుండి సెలవులు ముగించుకొని మళ్లీ జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టానికి చేరుకోవడానికి పాఠశాలలకు కళాశాలలకు ఆశ్రమ పాఠశాలకు ప్రయాణమైన పిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం తెలుపుతున్న రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ స్వాగతం తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

సెలవులు ముగించుకుని ఆటపాటలు ముగించుకొని పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం తెలిపి ఎన్నో ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు అతి ముఖ్యమైన ఘట్టం చదువు, ఎంత ఉన్నత స్థాయికి వెళ్లాలన్న వారికి సరైన చదువు అవగాహనతో నే విద్యార్థులు పునాది వేసుకుంటారు అని అన్నారు.

మీకోసం మిమ్మల్ని ఎంతగానో ప్రేమించే మీ తల్లిదండ్రుల కోసం చదువులో ముందుండి మీ తల్లిదండ్రుల కలను ఈ కలలను సహకారం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.